BIBLE Nestam

Disciples of JESUS

# ఆదికాండము

## అధ్యాయము 5

పరిశుద్ధ గ్రంథము

www.TeluguBibleStudy.com

# అధ్యాయము 5

**5:1** ఆదాము వంశావళి గ్రంథము ఇదే. దేవుడు ఆదామును సృజించిన దినమున దేవుని
పోలికెగా అతని చేసెను;
**5:2** మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి వారు సృజించబడిన దినమున వారిని
ఆశీర్వదించి వారికి నరులని పేరు పెట్టెను.
**5:3** ఆదాము నూటముప్పది యేండ్లు బ్రదికి తన పోలికెగా తన స్వరూపమున కుమారుని కని
అతనికి షేతు అను పేరు పెట్టెను.

# అధ్యాయము 5

**5:4** షేతును కనిన తరువాత ఆదాము బ్రదికిన దినములు ఎనిమిదివందల ఏండ్లు; అతడు కుమారులను కుమార్తెలను కనెను.

**5:5** ఆదాము బ్రదికిన దినములన్నియు తొమ్మిదివందల ముప్పది యేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

**5:6** షేతు నూట అయిదేండ్లు బ్రదికి ఎనోషును కనెను.

**5:7** ఎనోషును కనిన తరువాత షేతు ఎనిమిదివందల ఏడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

# అధ్యాయము 5

**5:8** షేతు బ్రదికిన దినములన్నియు తొమ్మిదివందల పండ్రెండేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.

**5:9** ఎనోషు తొంబది సంవత్సరములు బ్రదికి, కేయినానును కనెను.

**5:10** కేయినానును కనిన తరువాత ఎనోషు ఎనిమిదివందల పదునైదేండ్లు బ్రదికి
కుమారులను కుమార్తెలను కనెను.

**5:11** ఎనోషు దినములన్నియు తొమ్మిదివందల అయిదేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

# అధ్యాయము 5

**5:12** కేయినాను డెబ్బది యేండ్లు బ్రదికి మహలలేలును కనెను.

**5:13** మహలలేలును కనిన తరువాత కేయినాను ఎనిమిది వందల నలువది యేండ్లు బ్రదికి
కుమారులను కుమార్తెలను కనెను.

**5:14** కేయినాను దినములన్నియు తొమ్మిదివందల పది యేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.

**5:15** మహలలేలు అరువది యైదేండ్లు బ్రదికి యెరెదును కనెను.

# అధ్యాయము 5

**5:16** యెరెదును కనిన తరువాత మహలలేలు ఎనిమిదివందల ముప్పది యేండ్లు బ్రదికి
కుమారులను కుమార్తెలను కనెను.
**5:17** మహలలేలు దినములన్నియు ఎనిమిదివందల తొంబదియైదేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.
**5:18** యెరెదు నూటఅరువది రెండేండ్లు బ్రదికి హనోకును కనెను.
**5:19** హనోకును కనిన తరువాత యెరెదు ఎనిమిదివందల యేండ్లు బ్రదికి కుమారులను
కుమార్తెలను కనెను.

# అధ్యాయము 5

**5:20** యెరెదు దినములన్నియు తొమ్మిదివందల అరువది రెండేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.

**5:21** హనోకు అరువది యైదేండ్లు బ్రదికి మెతూషెలను కనెను.

**5:22** హనోకు మెతూషెలను కనిన తరువాత మూడువందల యేండ్లు దేవునితో నడుచుచు
కుమారులను కుమార్తెలను కనెను.

**5:23** హనోకు దినములన్నియు మూడువందల అరువదియైదేండ్లు.

# అధ్యాయము 5

**5:24** హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు
లేకపోయెను.

**5:25** మెతూషెల నూటఎనుబది యేడేండ్లు బ్రదికి లెమెకును కనెను.

**5:26** మెతూషెల లెమెకును కనిన తరువాత ఏడువందల ఎనుబది రెండేండ్లు బ్రదికి
కుమారులను కుమార్తెలను కనెను.

**5:27** మెతూషెల దినములన్నియు తొమ్మిదివందల అరువది తొమ్మిదియేండ్లు; అప్పుడతడు
మృతిబొందెను.

# అధ్యాయము 5

**5:28** లెమెకు నూటఎనుబది రెండేండ్లు బ్రదికి ఒక కుమారుని కని

**5:29** భూమిని యెహోవా శపించినందువలన కలిగిన మనచేతుల కష్టము విషయములోను
మన పని విషయములోను ఇతడు మనకు నెమ్మది కలుగజేయుననుకొని అతనికి నోవహు
అని పేరు పెట్టెను

**5:30** లెమెకు నోవహును కనిన తరువాత ఏనూట తొంబదియైదేండ్లు బ్రదికి కుమారులను
కుమార్తెలను కనెను.

# అధ్యాయము 5

**5:31** లెమెకు దినములన్నియు ఏడువందల డెబ్బది యేడేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.

**5:32** నోవహు ఐదువందల యేండ్లు గలవాడై షేమును హామును యాపెతును కనెను.